నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 13 జనవరి 2024


# చెక్కెర కర్మాగారానికి 'భూమిపూజ'

## చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మాటూర్ గ్రామ సివార్ లో శుక్రవారం నాడు చక్కెర కర్మాగారం నిర్మాణానికి భూమిపూజ చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిచే సంకల్పం కాంగ్రెస్ పార్టీ ది అని తెలిపారు ఓ సిజాల్లో నాలుగు లక్షల కెపాసిటీ ఒక్క సీజన్లో క్రషింగ్ జరిగే దిశగా మా ప్రయత్నం ఉంట్టుంది అని తెలిపారు జరగాలి రైతులకు న్యాయం చేయాలని తీసుకొచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా నిజాం షుగర్ ఫ్యాక్టరీ నీ రీ ఓపెనింగ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ అనుకున్నదని తెలిపారు దానికి సంబంధించిన పూర్తి సమాచారం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఆ కమిటీ ఆధారంగా రేపు మళ్లీ పూర్వ వైభవం కల్పించి దిశగా పూర్తి సహకారం ఉంటుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ చక్కర ఫ్యాక్టరీ యజమానానికి అభినందించారు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎంపీ సురేష్ సెట్కర్ మరియు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

# ఓటరు జాబితా సవరణ

## పకడ్బందీగా జరిగేలా సహకరించాలి

- అన్ని రాజకీయ పార్టీలు బి ఎల్ ఏ లను ఏర్పాటు చేసుకోవాలి
- ఈనెల 20, 21 స్పెషల్ క్యాంపెయిన్ డేస్

**: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఈనెల 6న ఓటర్ డ్రాఫ్ట్ జాబితా ప్రచురితమైందని, క్లైమ్స్ ,అభ్యంతరాలకు ఈనెల 22 వరకు అవకాశముందని తెలిపారు. డూప్లికేట్, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని, అర్హులను ఓటరు జాబితాలో నమోదు చేయించాలని, అదేవిధంగా షిఫ్ట్ అయిన వారు మార్పులు ,చేర్పులకు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని , అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. 2 కిలోమీటర్ల పరిధి దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని,వాటిని మార్చాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే ఆయా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం వారీగా ప్రతివారం పొలిటికల్ పార్టీల మీటింగ్ లు నిర్వహించి అన్ని విషయాలను తెలియజేస్తున్నా మన్నారు. ఈనెల 20, 21 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ గా నిర్వహించడం జరుగుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు జాబితాతో బిఎల్వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా,స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# అండగా ఉంటా అధైర్య పడరాదు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.
- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ట్రస్మా నాయకులు.

డబ్బాక / సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం రోజున దుబ్బాక నియోజకవర్గం ట్రస్మా అధ్వర్యంలో దుబ్బాక పట్టణ కేంద్రంలోని వైశ్య సంఘంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో సహా అయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురైనట్లు ఆవేదన వ్యక్తంచేశారు. తక్కువ వేతనాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. స్వామి వివేకానందుని స్ఫూర్తి తో దేశం కోసం యువకులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. ఉకు నరాలు , ఇనుప కండరాలు కలిగిన యువత కావాలని కోరిన స్వామి వివేకానందుని కలలను సాకారం చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడరాదని హామీ ఇచ్చారు. విద్యా బోధనలో ప్రైవేట్ పాఠశాలల తోపాటు ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడి ఉత్తమ విద్యార్థులను తయారు చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ట్రస్మా నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనితా భూం రెడ్డి, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కుంట రాజు, ట్రస్మ దుబ్బాక నియోజక వర్గ అధ్యక్షులు మాలే రమేష్ , ప్రధాన కార్యదర్శి చార్వాక కుమార్, కోశాధికారి శ్రీశైలం, దుబ్బాక ట్రస్మా అధ్యక్షులు రవి, మిరుదొడ్డి ట్రస్మా అధ్యక్షులు శంకర్ , ట్రస్మా నాయకులు గణపతి, భాస్కర్ రెడ్డి, రవి, కమల్, స్వామి, పురుషోత్తం, రజిత, సత్యం, అశోక్, శ్రీనివాస్, నర్సింలు, రవి తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల,తెరాస నాయకులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## ఎమ్మెల్యే తలసాని



సికింద్రాబాద్, మేజర్‌న్యూస్: పాటిగడ్డలోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్‌లో మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేసి వారం రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన బేగంపేట డివిజన్ పాటిగడ్డలోని మల్టి ఫర్పస్ ఫంక్షన్ హాల్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. లిఫ్ట్ ఏర్పాటు, డ్రైనేజీ కనెక్షన్ పెండింగ్ ఉన్నాయని కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, స్థానికులు మంత్రి దృష్టికి తీసుకు రాగా, వెంటనే డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా లిఫ్ట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఫంక్షన్‌ల నిర్వహణ కోసం ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌ను ఆశ్రయించాల్సి వస్తుందని, అందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని అన్నారు. ఆర్థికంగా వారు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం మల్టి ఫర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ ఫంక్షన్ హాల్స్‌ను అతితక్కువ అద్దెకు ఇస్తున్నట్లు తెలిపారు. పాటిగడ్డ ప్రాంతంలోని పేద ప్రజల సౌక ర్యార్థం 6 కోట్ల రూపాయల వ్యయంతో జీ ప్లస్ టూ పద్దతిలో నిర్మించినట్లు వివరించారు. ఇందులో కావాల్సిన వంట పాత్రలు, ఇతర టెంట్ హౌస్ సామాగ్రిని తన సొంత నిధులతో అందజేస్తామని చెప్పారు. అదేవిధంగా వడ్డెర బస్తీలో రోడ్డు, దేవిడి లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదే శించారు. ఓల్డ్ కష్టమ్ బస్తీలోని ఖబరస్థాన్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగిలిన ఇతర అభివృద్ధి పనులు కూడా త్వరగా చేపట్టి పూర్తి చేయడం ద్వారా ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి. మహేశ్వరి, వాటర్ వర్క్స్ డిజిఎం శశాంక్, జిహెచ్‌ఎంసి డిఇ సంతోష్, టౌన్ ప్లానింగ్ ఎసిపి క్రిష్టోఫర్, ఎలెక్ట్రికల్ ఎఇ శ్రీనివాస్, జిహెచ్‌ఎంసి ఎఇ తిరుమలేష్, బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆరీఫ్, అఖిల్, మోయిన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఈయు రికగ్నైజ్డ్ యూనియన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ - అధ్యక్షులు ప్రకాష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; శుక్రవారం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బి.ఎం.ఈ.యు రికగ్నైజేడ్ యూనియన్ అధ్యక్షులు శంకర్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో సికింద్రాబాద్ అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ అధ్యక్షులు ఎస్. కె జహంగీర్,ఈ. నర్సింగ్ రావు ప్రధాన కార్యదర్శిజీ.పందు, సభ్యులు జీ. జగదేశ్, జీ. సాయిబాబా, పీ. రమేష్ తో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు కొనియాడారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని వివేకానంద నగర్ నందు గల వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంతారావు గారు మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. ఆయన పుట్టిన రోజును దేశ వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు, ఆయన జీవితం దేశ పునరుత్థానానికి అంకితం చేయబడింది జాతిని జాగృాఎతం చేసిన వివేకానందుని బోధనలు నేటికీ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కొనియాడారు, నా దేశం-నా భవిష్యత్తు అని పిలువునిచ్చిన వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని ఈ సందర్భంగా కాంతారావు గారు యువతకు పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఎబివిపి నాయకులు, మహిళామణులు, చిన్నారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద



హైదరాబాద్, మేజర్‌న్యూస్:జాతీయ యువజన వారోసవాల సందర్భంగా యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద గారి జన్మదిన పురస్కరించుకొని ప్రేమనగర్లో స్వామి వివేకానంద గారి జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జాతీయ యువజన అవార్డు గ్రహీత ప్రేమనగర్ బస్తీ ప్రధాన కార్యదర్శి కొండ భగవాన్ దాస్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేశారు.... యువత విద్యాభ్యాసంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని జాతీయ భావాన్ని పెంపొందించాలని అన్నారు. అనంతరం నెహ్రూ యువ కేంద్రం,హైదరాబాద్ జిల్లా ప్రేమనగర్ మహిళా మండలి, ప్రేమ్ నగర్ స్లం లెవెల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృాఎతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు బాలమణి, చంద్రకళ, మధుర వేణీ, సునీత, ఇందిరా,కృాఎష్ణ వేణీ,లత, పద్మ,గంగ తో పాటు అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షుడు మున్నాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెమెడియల్ అధ్యాపకురాలు ఫరీదా రాజ్ మల్టిఫుల్ స్క్లెరోసిస్‌పై పుస్తక రచన




హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్లోని ప్రధాన స్రవంతి ఉపాధ్యాయురాలు, రెమెడియల్ అధ్యాపకురాలిగా మారిన ఫరీదా రాజ్ అంతగా తెలియని వ్యాధి మల్టివుల్ స్క్లెరోసిస్ పై అన్ బ్రేకబుల్ స్పిరిట్ అనే ఆంగ్ల పుస్తకాన్ని రచించింది. ఇది భారతదేశంలో వైద్య లేదా వైద్యేతర వ్యక్తి రాసిన మొట్టమొదటి పుస్తకం. మల్టివుల్ స్క్లెరోసిస్ () (అనేక రకాలుగా రక్తనాళాలు గట్టిపడడం) అనేది మెదడు, వెన్నెముక, కళ్ళ యొక్క నరాలను దెబ్బతీసే ఓ దీర్ఘకాల వ్యాధి. ఈ నెలాఖరులో పుస్తకం విడుదల కానుంది.సరైన రోగనిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ మరియు మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన మరియు ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చని ప్రజలకు తెలియజేయడం రచయిత చెప్పిన పుస్తకం యొక్క లక్ష్యం.ఇది వ్యాధి గురించి అవగాహన కల్పించే ఏకైక లక్ష్యంతో సులభంగా చదవగలిగే, అనుసరించే ఫార్మాట్లో సామాన్యుల ప్రయోజనం కోసం ఆంగ్లంలో అందుబాటులోకి తెస్తున్న పుస్తకం ఇది .మల్టివుల్ స్క్లెరోసిస్‌తో బాధపడుతున్న వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఫరీదా రాజ్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది. ఈ ఎన్‌కౌంటర్ అంతగా తెలియని ఈ వ్యాధిపై వెలుగు నింపాలనే ఆమె అభిరుచిని పెంచింది. అన్‌బ్రేకబుల్ స్పిరిట్: నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్, పుస్తకం, పరిస్థితి వల్ల ప్రభావితమైన వారి జీవితాలను అర్థం చేసుకోవడానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ పుస్తకం పాఠకులను మల్టిఫుల్ స్క్లెరోసిస్‌తో జీవించే ప్రపంచంలోకి అంతర్దృష్టితో కూడిన ప్రయాణాన్ని ఆహ్వానిస్తుంది. ఇది యొక్క చిక్కులను, దాని ప్రాథమిక అంశాల నుండి వివిధ జీవిత దశలు, సంబంధాలపై దాని తీవ్ర ప్రభావాల వరకు పరిశోధిస్తుంది. యొక్క ప్రాథమిక అంశాలు, యువతపై దాని ప్రభావం, సంబంధాలు, పేరెంట్‌హుడ్, భయాలను ఎదుర్కోవడంలో సవాళ్లను అన్వేషించే అధ్యాయాలతో, ఈ పుస్తకం యొక్క భౌతిక, భావోద్వేగ, మానసిక కోణాలపై సమగ్ర దృక్పథాన్ని అందిస్తుంది.హృదయపూర్వక కథనాలు, వ్యక్తిగత అనుభవాల ద్వారా, రచయితతో నివసిస్తున్న వారు ఎదుర్కొనే పోరాటాలు, విజయాలపై వెలుగునిచ్చారు, అలాగే ఈ ప్రయాణంలో సంరక్షకుల కీలక పాత్ర. పాఠకులు ప్రతి పేజీని తిప్పినప్పుడు, వారు విలువైన అంతర్దృష్టులు, ఆచరణాత్మక సలహాలు, యొక్క సవాళ్లను నావిగేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేసే సంఘం యొక్క భావాన్ని వెలికితీస్తారు. పుస్తకం అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిస్థితి యొక్క పరిమితులకు మించి విస్తరించే సహాయక మరియు సానుభూతిగల నెట్‌వర్క్‌ను నిర్మించడంలో మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది.అన్‌బ్రేకబుల్ స్పిరిట్ పుస్తకం ఉన్న వ్యక్తులకు, వారి ప్రియమైనవారికి, ప్రతికూల పరిస్థితులలో మానవ ఆత్మ యొక్క స్థితిస్థాపకత గురించి లోతైన అవగాహనను కోరుకునే ఎవరికైనా ఒక ఆశాజ్యోతిగా నిలుస్తుంది. ఇది జ్ఞానం, కరుణ, ఐక్యత యొక్క శక్తికి నిదర్శనం. సంక్లిష్టమైన పరిస్థితి ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, చివరికి ధనిక, మరింత అనుసంధానిత జీవితం వైపు మార్గాన్ని ప్రకాశిస్తుంది.ఫరీదా అనేక కోణాలు కలిగిన మహిళ. ఆమె నిశ్శబ్దంగా సమాజం కోసం చాలా ప్రభావవంతమైన పని చేసింది.ఫరీదా మల్టివుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా-హైదరాబాద్ చాప్టర్ () ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా పనిచేస్తున్నారు. ఈ లాభాపేక్ష లేని సంస్థ మల్టిఫుల్ స్క్లెరోసిస్ బారిన పడిన వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేస్తుంది. (మల్టిఫుల్ స్క్లెరోసిస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్)తో అనుబంధంగా ఉంది.మల్టిపుల్ స్క్లెరోసిస్ () అనేది కేంద్ర నాడీ వ్యవస్థని ప్రభావితం చేసే దీర్ఘకాలిక నాడీ సంబంధిత రుగ్మత. ఇది చాలా కుటుంబాల జీవితాల్లో వినాశనం సృష్టించే సంభావ్య వికలాంగ వ్యాధి.పాశ్చాత్య దేశాలలో దీని ప్రాబల్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇప్పుడు భారతదేశంలో ఈ కేసులు పెరుగుతున్నాయి. లక్ష జనాభాకు ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఎంఎస్‌తో బాధపడుతున్నారని అంచనా. భారతదేశంలో దాదాపు 2.5 లక్షల మంది వ్యాధి భారం పడుతున్నారు. అవగాహన లేమి కారణంగా చాలా మందికి వ్యాధి నిర్ధారణ జరగకపోవడంతో, పేర్కొన్న దాని కంటే ఈ సంఖ్య ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది. మనీష్ సిసోడియా భార్య ప్రస్తుతం మల్టిఫుల్ స్క్లెరోసిస్‌తో బాధపడుతున్న ప్రముఖ వ్యక్తి. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 200 మంది రోగులు హైదరాబాద్లోని సొసైటీలో నమోదు చేసుకున్నారు. అనేది ఆటో ఇమ్యూన్ వ్యాధి. ఈ పరిస్థితి గురించి ప్రజలకు అవగాహన తక్కువగా ఉంది. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, సరైన రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ, మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చు.

# కంబాలపల్లి గ్రామంలో పీర్ల మజీద్ పునర్ నిర్మాణం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కంబాలపల్లి గ్రామంలోని పీర్ల మజీద్ పునర్ నిర్మాణం పనులకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంఘ సేవకులు శివరాజ్ పాటిల్ గారి తన సొంత నిధులతో సుమారు రెండు లక్షలతో నిర్మించే మరమ్మతుల పనులను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ స్థానిక సర్పంచ్ పెద్ద గొల్ల శ్రీహరి గారితో కలిసి పనులను ప్రారంభించిన శివరాజ్ పాటిల్. శాసనసభ్యులు చింత ప్రభాకర్ మాట్లాడుతూ శివరాజ్ పాటిల్ కులమతాలకతీతంగా దైవానుగ్రహంతో ఆధ్యాత్మికత వెల్లువేర్సేలా అన్ని కులాల వారికి తన సొంత ఖర్చులతో ఇటువంటి మజీద్ నిర్మాణం పనులను చేపట్టినటువంటి శివరాజు గారికి అభినందనలు తెలిపారు అలాగే కంబాలపల్లి గ్రామంలో మాకు చిన్నప్పటినుండి ఈ గ్రామ ప్రజల అభిమానాలు ఎన్నటికీ మర్చిపోలేమన్నారు ముందుగా గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ పనులను నా చేతిలో మీదుగా ప్రారంభించడానికి వీలు కల్పించిన అటువంటి గ్రామ ప్రజలకు నేను ఎంతో కృతజ్ఞున్నీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య ఎంపిటిసి మన్నె భాస్కర్ ఉప సర్పంచ్ జాన్ సుభాష్ గ్రామ పార్టీ అధ్యక్షులు సుధీర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు చీల మల్లన్న హనుమంత్ రెడ్డి మున్సిపల్ ఆప్షన్ కోడూరు అంజయ్య మాజీ ఎంపిటిసి అశోక్ గ్రామం మాజీ ఉపసర్పంచ్లు కాజనియా జానీమియా మండల మైనార్టీ నాయకులు జలీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ గేజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ వారు రూపొందించిన 2024 క్యాలెండరును ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఈరోజు శుక్రవారం నాడు తెలంగాణా గేజిటెడ్ హెడ్ మాస్టర్స్అసోసియేషన్ వారు ముద్రించినటువంటి 2024నూతన ఆంగ్ల సంవత్సరాదికి సంబందించిన క్యాలెండరును ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజన్నగారు. తదనంతరం వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ రోజు క్యాలెండరు ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సరిపోను గదులు కాని కనీసం టాయిలెట్స్ లేక పోవడం అనేక రకాల సమస్యలు ఉండటం పాఠశాలల్లో తన కళ్లారా చూసానని అటువంటి సమస్యలపై తాము ప్రతిపక్షంలో ఉన్నపటికీ అధికారపార్టీ వారికి మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎక్కడ కూడా సమస్యలు లేకుండా వారిపై ఒత్తిడీ తెస్తూ సమస్యలకు పరిష్కారం లభించేవిధంగా తన వంతు పాత్ర పోషిస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ జి హెచ్ యంఏ ప్రెసిడెంట్ ప్రభాకర్, జనరల్ సెక్రటరీ సుధాకర్, ట్రేజరర్ సంజీవరావు, సెక్రటరీ అంజి రెడ్డి, జోగప్ప మద్దికుంట ఉపసర్పంచ్ సుభాన్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు జగన్నాథ్ రెడ్డి, పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ కుమార్, గుణాకర్, వెంకట్, చిన్న, తాలెల్మ రాము, వెంకట్, సురేష్, రవి కుమార్, హరీష్ కుమార్, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరికి వెళ్తున్న క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోండి

### : సి ఐ నయీముద్దీన్

జిన్నారం మేజర్ న్యూస్:సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవడానికి తమ సొంత ఊరికి ప్రయాణమవుతున్న సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ నయీముద్దీన్ ప్రజలకు సూచించారు.పిఎస్ లో శుక్రవారం అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు వైభవంగా జరుపుకునే పండుగ సంక్రాంతి.ఈ మేరకు ఎక్కువ శాతం ప్రజలు ఈ వేడుకలు జరుపుకోవడానికి తమ సొంత ఊరికి వెళ్లడం ప్రతి సంవత్సరం చూస్తుంటాము.ఊరికి ప్రయాణం అవుతున్న సమయంలో తమ వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, డబ్బు స్థానిక బ్యాంకులలో లేక నమ్మకమైన బంధువుల ఇళ్లల్లో భద్రపరచడం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అలాగే తాళం చేయి ఇంటి పరిసరాలలో పెట్టకుండా ప్రతి ఒక్కరూ తమా వద్ద ఒక తాళం చేయి ఉండే విధంగా చూసుకోవాలని సీఐ నయీముద్దీన్ స్థానిక ప్రజలకు సూచించారు.తమా వీధిలో గాని ఇంటి పరిసరాలలో గాని సీసీ కెమెరాలను ఏర్పరచుకోవడం,వాహనాల లాక్ లను పరిశీలించడంతోపాటు ఊరికే వెళ్తున్నప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల భద్రత నిమిత్తం పోలీస్ శాఖ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఈ మేరకు ప్రతి వార్డులో, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ తమ సిబ్బంది పెంచుతామని సిఐ తెలిపారు.ప్రజలు సైతం తమ వంతు సహకారం అందజేస్తే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి ఆట కట్టించడానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

## భవిత జూనియర్ కళాశాలలో ఘనంగా స్వామివివేకానంద జయంతి వేడుకలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు గారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ వివేకానందుడు చూపించిన సన్మార్గములో యువత, విద్యార్థులు ఆయన స్ఫూర్తితో అనుకున్న లక్ష్యాలను సాదించాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ /కరస్పాండంట్ బాలరాజు,డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

- యువతకు స్ఫూర్తిదాయకులు, మార్గదర్శకులు స్వామీ వివేకానంద: చింతా ప్రభాకర్
- యువకులు వివేకానందుని స్ఫూర్తితో విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఆనందదాయకం: విగ్రహ దాత ,డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఆత్మకూర్ లో స్థానిక వివేకానంద యూత్ అసోసియషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం చేపట్టిన స్వామి విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,విగ్రహ దాత డి.సి.సి.బి వైస్ ఛైర్మెన్ పట్నం మాణిక్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తి దాయకులు, మార్గదర్శకులు స్వామీ వివేకానంద అని ,వివేకానందుని జీవితం తాను సూచించిన మార్గం ప్రతిదీ దేశ ప్రగతి కోసమేనని అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటికీ యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారు. స్వామి వివేకానంద అంటే పేరు కాదని, ఈ దేశ ఆధ్యాత్మికత, యువతలోని ఆత్మస్థైర్యాన్ని వెలిగే తీసే ఒక మార్గం అని అన్నారు.

### పట్నం మాణిక్యం మాట్లాడుతూ...

యువకులు వివేకాన్ని స్ఫూర్తితో విగ్రహ ప్రతిష్టాపన చేయడం ఆనందదాయకం అన్నారు. దేశ భవిష్యత్తు వివేకుడు కలలుగన్న భారతం మన యువకుల చేతుల్లోనే ఉంది అన్నారు. కావున సమాజ నిర్మాణ కార్యక్రమంలో యువత పాత్ర అధికంగా ఉండాలని అన్నారు .భవిష్యత్తులో దేశం మరిన్ని సవాళ్లు ఎదుర్కొనే సూచనలు ఉన్నందున యువజన ఉత్తేజం జరగవలసి ఉందన్నారు. పాలకులు, పాలితులు దేశయోగ క్షేమమే ప్రథమమని భావించాలని అన్నారు. హిందూ ధర్మం ప్రపంచానికి దారి చూపే వెలుగు దివ్వే అని దానినే స్వామీజీ ప్రపంచవ్యాప్తంగా చెప్పారని తెలిపారు. భవిష్యత్తులో మనమంతా దేశ ధర్మ కార్యములో నిమగ్నం అవుదామని వారితో ప్రతిజ్ఞ చేయించారు .విద్యార్థులు తమ చదువుతోపాటు దేశం పట్ల అవగాహన కలిగి తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఆర్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు శివ రాజు పాటిల్,స్థానిక గ్రామ సర్పంచ్ ఇందూరి గంగన్న, ఎంపీటీసీ సత్యనారాయణ యాదవ్, రైతుబంధు మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి సంగమేశ్వర్, వివేకానందు యూత్ అసోసియేషన్ సభ్యులు చిరంజీ పవన్ కుమార్ ,గందె రాజు, రాపోలు రమేష్ ,బసవలింగం, చరణ్ సింగ్ , ఏదుల బస్వరాజ్, శివకుమార్ ,గ్రామంలోని వివిధ యువజన సంఘాలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంతా కలిసి సుమారు 500 పైన విద్యార్థులు ,యువజనలు పాల్గొన్నారు .అన్ని పార్టీల ముఖ్య నేతలు,పరిసర గ్రామాల, యువకులు పెద్ద మొత్తం లో పాల్గొన్నారు.

## గాలి పటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### : బొల్లారం విద్యుత్ ఎడిఈ సి.అశోక్ రావు

జిన్నారం మేజర్ న్యూస్:గాలి పటాలు ఎగురవేసే సమయం లో విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని బొల్లారం విద్యుత్ ఎడిఈ సి.అశోక్ రావు,ఏఈ రామకృష్ణా రెడ్డి లు అన్నారు.శుక్రవారం వారు మాట్లాడుతూ బొల్లారం గ్రామ విద్యుత్ వినియోగదారులకు మా యొక్క విన్నపం గాలిపటాలు ఎగురవేసే సమయంలో పిల్లలని విద్యుత్ వైర్లు,విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ,వివిధ విద్యుత్ పరికరాల నుండి దూరముగా ఉండాలని సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

# చేగుంట క్రీడా స్టేడియం నిర్మాణ పనులకు 8 లక్షల 40 వేల నిధులు

- అడిగిన 6 రోజుల్లోగా మంజూరు.
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



చేగుంట మేజర్ న్యూస్:- చేగుంటలో క్రీడా స్టేడియం నిర్మాణ పనుల గురించి డి.ఎం.ఎఫ్ నిధుల నుండి 8, 40,000 రూపాయలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మంజూరు చేయించినట్లు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన చేగుంటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేగుంట మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఈనెల 6న జరిగిన ప్రజా పాలన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల కోరిక మేరకు, కోరిన ఆరు రోజుల్లో నే నిధులను మంజూరు చేయించామన్నారు. త్వరలోనే పనులు మొదలు అవుతాయన్నారు. గతంలో దుబ్బాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులలో అసంపూర్తిగా ఉన్న అన్ని పనులను ప్రజల ఉపయోగం కోసం పూర్తి చేయిస్తామన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గంలోని ఏ ఒక్క అసంపూర్తి పనిని పూర్తి చేయలేదని, రాజకీయ దురుద్దేశం తప్ప వారికి ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు. ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ముందు ప్రజలు వారి గత చరిత్రను దృష్టిలో పెట్టుకొని ఎన్నుకుంటే బాగుంటుందన్నారు. చేగుంట లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉన్న అసంపూర్తి పనులను పూర్తిచేసేందుకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. చేగుంట లో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం కచ్చితంగా కృషి చేస్తామన్నారు. తన తండ్రి చెరుకు ముత్యం రెడ్డి ఆశయం మేరకు నిరుపేదలకు ఉన్నత విద్య అందేలా కృషి చేస్తానన్నారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ముఖ్యంగా మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సామూహిక మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు చేగుంట మాజీ ఉపసర్పంచ్ చిట్టబోయిన రఘుపతి మంత్రి గారికి అందించిన ఆరు సమస్యలతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం క్రీడా స్టేడియం నిర్మాణ స్థలాన్ని ఆయన చూశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు హరీష్, సతీష్, సిరిగోజి నర్సింలు, పుర్ర ఆగం, పోలంపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయంలో ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు






రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో వివేకానంద 161 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విద్యాలయానికి ముఖ్య అతిథి గా ఎస్సై రంజిత్ కుమార్ విచ్చేసి అక్కడ ఏర్పాటుచేసిన భారీ వివేకానంద చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఎస్సై రంజిత్ కుమార్ మాట్లాడుతూ వివేకానందుని సూచనలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. వివేకానందుని వేషధారణలో ఉన్న విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఏ రామ్ కుమార్ మాట్లాడుతూ తన ఉపన్యాసాలతో భారత్ లోనే కాకుండా పాశ్చాత్య దేశాలలోనూ గొప్ప గుర్తింపు పొందిన వివేకానందుని జయంతిని 1984లో భారత ప్రభుత్వం యువజన ఉత్సవంగా ప్రకటించటం భారతీయులందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పాఠశాల నుండి నిర్వహించిన విద్యార్థుల ర్యాలీ మెదక్ చౌరస్తా మీదుగా వివేకానంద విగ్రహం వద్దకు చేరుకొని, పుర ప్రముఖుల సమక్షంలో వివేకానందునికి పూలమాలలు సమర్పించారు. విగ్రహం ముందు విద్యార్థులు ప్రదర్శించిన సూర్య నమస్కారాలు, పిరమిడ్ విన్యాసాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వారిని యూత్ క్లబ్ వారు అభినందించి, మెమొంటోలను అందజేశారు. పట్టణంలో నిర్వహించిన విద్యార్థుల ర్యాలీ మరియు నినాదాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ ఎం రవి తో పాటు ఉపాధ్యాయులు రాంప్రసాద్, రవికాంత్, ఏగొండ, రవి, నరేందర్, శేఖర్, భరత్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందిచడమే గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

**– ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి**



కోహెడ మేజర్ న్యూస్ :సంస్కృతి సంప్రదాయాలను రక్షించుకోవాలని గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి రంగవల్లుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులను అభినందించి పోటీలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వారికి వివరించి భవిష్యత్ తరాలకు గొప్ప సంస్కృతి సంప్రదాయాలను అందించాలని విద్యార్థిని విద్యార్థులు అందరూ దీనికోసం కృషి చేయాలని అన్నారు విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న మొదటి బహుమతి ?1000 నగదు తో పాటు షీల్డ్ రెండో బహుమతి 600 నగదు తో పాటు షీల్డ్ మూడో బహుమతి 400 తో పాటు షీల్డ్ అందించారు. పోటీలో పాల్గొన్నా వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి సంకల్ప సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్ విద్యార్థి నాయకులు గడిపే సుజిత్ అధ్యాపకులు రాజమౌళి కోతి యాదగిరి రాజేశ్వర్ రెడ్డి సీతారామయ్య రజిత నీరజ సుజాత శ్రీనివాస్ నరేష్ అశోక్ కళావతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు కారం చిత్రం విడుదల

## మహేష్ బాబు అభిమానుల సందడి

**రామచంద్రపురం ఎస్.వి.సి సంగీత థియేటర్లో సంబరాలు జరుపుకున్న మహేష్ బాబు అభిమానులు.**



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : మహేష్ బాబు నటించిన గుంటూరు కారం చిత్రం శుక్రవారంనాడు విడుదల సందర్భంగా రామచంద్రపురం ఎస్.వి.సి సంగీత థియేటర్లో మహేష్ బాబు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మహేష్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డప్పులతో,టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోహెల్, వేణు గౌడ్, థియేటర్ మేనేజర్ దుర్గ ప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. విచ్చేసిన అతిథులను అభిమానులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హరీష్, వివేక్, మహేష్, అశోక్, శ్రీకాంత్, గణేష్, ప్రశాంత్, సురేష్, శ్రీకాంత్, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన రాములోరి వారి తలంబ్రాల పంపిణీ



ఝరాసంగం, మేజర్ న్యూస్:గ్రామ గ్రామాన అయోధ్య రాముడి కళ్యాణ మహోత్సవ తలంబ్రాల పంపిణీని భక్తులు ఉత్సాహంగా పంపిణీ చేపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి అక్కడినుండి భక్తులు ఊరేగింపుగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తలంబ్రాల పంపిణీ చేపడుతున్నారు. ఇప్పటికే బర్దీపూర్, వనంపల్లి, దేవరంపల్లి,పారవరం,మేదపల్లి తదితర గ్రామాల్లో తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని భక్తులు చేపట్టగా శుక్రవారం ఝరాసంగం తదితర గ్రామాల్లో తలంబ్రాలు పంపిణీ చేశారు.ఝరా సంగంలోని కేతకి సంగమేశ్వర ఆలయంలో, హనుమాన్ మందిర్లో ముందుగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి గ్రామంలోకి వెళ్లి గడపగడపకు శ్రీ అయోధ్య రాముడు తలంబ్రాల వితరణ చేశారు.

# మంత్రిని కలిసిన ఓరుగంటి



బెజ్జంకి, సూర్యన్యూస్: రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు ,శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి అనసూయ (సీతక్క)ని శుక్రవారం రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్ శాసనసభ్యుల నివాస సముదాయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఓరుగంటి ఆనంద్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆహార భద్రత మండలి విధివిధానాలపై చర్చించినట్టు ఓరుగంటి ఆనంద్ తెలిపారు.

# గీతమ్‌లో జాతీయ యువజన దినోత్సవం



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్ శుక్రవారం 'జాతీయ యువజన దినోత్సవాన్ని' జరుపుకున్నారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), విద్యార్థి విభాగం చరెవైతితో పాటు స్టూడెంట్ లెఫ్ట్ కలిసి దీనిని నిర్వహించారు. స్వామి నినేకానంద ఆలోచనలు, తత్వశాస్త్రంతో యువతను ప్రేరేపించడం, యువతకు మార్గనిర్దేశక శక్తిగా పనిచేయడం, దేశాభివృద్ధికి వారి ప్రయత్నాలను ప్రోత్సహించడం ఈ వేడుక లక్ష్యం. ఈ సందర్భంగా గీతం ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ భావనను పునరావిష్కరిస్తామని ప్రతిజ్ఞ చేసి, ఆ తరువాత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డెరైక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా, ఎన్ఎస్ఎస్–ఎన్సీసీ సమన్వయకర్తలు డాక్టర్ పీనీ నాగేంద్రకుమార్, అజయలతో పాటు స్టూడెంట్ లెఫ్ట్ అధికారి జియో సిరిల్ పొడిపర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారత ప్రభుత్వం దీనిని 1984లో అధికారికంగా ప్రకటించి, ఆ మరుసటి ఏడాది నుంచి స్వామి వివేకానంద బోధనలు, తత్వశాస్త్రంతో యువతను ప్రేరేపించడానికి దేశవ్యాప్తంగా దీనిని జరుపుతున్నారు.

### జాతి నిర్మాతలను రూపొందించడంపై కార్యశాల

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హెదరాబాద్లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రేపటి జాతి నిర్మాతలను మలచడం: సివిల్ ఇంజనీరింగ్ కరికులమ్'పై శుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలు, భవిష్యత్తు ధోరణులకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడం, సివిల్ ఇంజనీరింగ్లో నెపుణ్యం – ఆధారిత విద్యను అందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశా మార్గదర్శనంలో, ప్రఖ్యాత పరిశోధన– విద్యా సంస్థల నిపుణులు ఈ వర్క్‌షాప్ లో పాల్గొన్నారు. ఎన్ఐటీ సూరత్ కల్ కు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కట్టా వెంకట రమణ, ఐఐటీ ధార్వాడ్ సివిల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ విజిటింగ్ ప్రొఫెసర్ కేవీ జయకుమార్, ఎన్ఐటీ సూరత్ కల్ పూర్వ ఆచార్యుడు డాక్టర్ ఎ.యు.రవిశంకర్ తదితర నిపుణులు తమ విలువైన మార్గదర్శనాన్ని అందించారు. పరస్పర చర్చలు, ఆలోచనల మార్పిడికి, సివిల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ లలో వినూత్న విధానాల అన్వేషణకు వేదికగా ఈ కార్యశాల ఉపయోగపడింది. విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కాకుండా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేసే పాఠ్యాంశాలను రూపొందించడంలో నిపుణులంతా చురుకుగా పాల్గొన్నారు. అలాగే యూపీఎస్సీ, గేట్, ఐఈఎస్ వంటి జాతీయ పోటీ పరీక్షలను ఛేదించేలా విద్యార్థులను సన్నద్ధులను చేసేలా ఆయా పాఠ్యాంశాలను రూపొందించాలని వారు సూచించారు. గీతం హెదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు ప్రాంగణాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు డాక్టర్ చేపూరి అఖిలేష్, డాక్టర్ డి.ముకుందరావు, డాక్టర్ శుభ అవినాష్లు ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, ప్రతిపాదిత పాఠ్యాంశాలను మెరుగుపరచడానికి వారి అభిప్రాయాలు, సూచనలను అందించారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండి సుఖ వ్యాధులు ఉన్నవాళ్లు సురక్ష కేంద్రానికి వెళ్లాలని వైద్య శాఖ డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డానియల్ అన్నారు. శుక్రవారం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సహకారంతో ఆయన ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై కనకదుర్గ కళా సమితి పోన్నాల బుజంగం బృందం తో కళజాత ప్రదర్శన ను సిద్దిపేట గాంధీ సెంటర్ లేబర్ అడ్డలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి గర్భిణీ లు పి పి టి సి టి సెంటర్ కి వెళ్ళాలని, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, హెచ్ఐవి ఎయిడ్స్ వచ్చిన వారి పట్ల వివక్ష చూపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు భుజంగం, మురళి, ఓంకారం, కృష్ణవిధిమౌళి, లక్ష్మిశాంతి, సిద్దిపేట స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సున్నం సతీష్, ప్రాజెక్టు మేనేజర్ జ్యోతి, అనిత, కవిత, కవిరాజు, పద్మ, రేణుక, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించుటకు ఆయా ఏర్పాట్లను సంబంధిత అధికారులు బాధ్యతగా చేయాలన్నారు. గ్రౌండ్ ను, డయాస్ ను సిద్దం చేయాలని, వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరెంజ్ మెంట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ పారిశుద్ధ్య నిర్వహణ, వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డి ఈ ఓ కు సూచించారు. అందరి సమన్వయంతో గణతంత్ర వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నగేష్, జిల్లా అధికారులు, ఆర్డిఓ, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే తినిపించిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కార్యకర్తలకు నేతల కు శుభాకాంక్షలు తెలియజేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఎకతటిపై తెచ్చి స్వతంత్రం తెచ్చిన ఘనత వీరి కాంగ్రెస్ కుటుంబానికి దక్కిందని అలాగే ఆకాండ భరత్ నిర్మాణం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భరత్ జోడో యాత్రలో తోడుగా ఉండి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు లో కీలక బాధ్యత వహించిన ప్రియాంక గాంధీకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ.చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి

## –కేంద్ర జౌళి శాఖ సంయుక్త కార్యదర్శి అజయ్ మిశ్రా



చిన్న కోడూర్,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కేంద్ర జౌళి శాఖ సంయుక్త కార్యదర్శి అజయ్ మిశ్రా సూచించారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును మండలంలోని చంద్లాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతున్న పట్టు పురుగుల పెంపకం తీరును పరిశీలించి రైతులతో మాట్లాడారు. పట్టు రైతులకు ప్రస్తుతం వస్తున్న ఆదాయంతో సంతృప్తి చెందకుండా ఇంకా రెట్టింపు స్థాయిలో ఆదాయం వచ్చే విధంగా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టు సాగులో వినియోగించే యంత్రాలను సబ్సిడీపై అందించే విధంగా కృషి చేయాలని పట్టు రైతుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య కోరగా వచ్చే బడ్జెట్లో కేటాయించే విధంగా చూస్తామని చెప్పారు. అనంతరం డిహెచ్ఎస్ఓ సునీత మిర్చి తోటలను పరిశీలించారు.

మిర్చి తోటలకు సోకుతున్న నల్ల తామర తెగులు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించారు. నివారణ కోసం వేప నూనె పిచికారి, వేప పిండి వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారి ఇంద్రసేనారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ విశ్వజిత్, ఏఎస్ఓ లింగం, పట్టు రైతులు పెద్దోళ్ళ నర్సింహులు, దేవుని రంగయ్య, బొగ్గుల సంతోష్, ప్రవీణ్, బొగ్గుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ పూర్తి చేయడానికి నిర్ణీత గడువు

## 31 మిల్లర్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తాము

### రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అధిక శాతం సీ ఎం ఆర్ పెండింగ్ వున్నా మిల్లుల యజమాన్యులతో శుక్రవారం ఐ డి ఓ సి లోని వీడియో సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం జిల్లా కలెక్టర్ రాజర్షి షా నిర్వహించారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన గడువు ఈ నెల 31 వరకు అవకాశం ఇచ్చిందని , అప్పటి లోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ ఆర్ యాక్ట్ క్రింద స్థిర చర ఆస్తులు జప్తు చేయడమే కాకుండా , క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు . 13 నెలలు గడుస్తున్నా మిల్లర్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణమిస్తామని హెచ్చరించారు .సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. రైతుల నుండి ప్రభుత్వ పరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరు లోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి రైస్ మిల్లులో పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు కూడా వెనుకాడబోమని కరాఖండీగా తేల్చిచెప్పారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీ.ఎం.ఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్ణీత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ, ఈ నెలాఖరు లోపు ఎఫ్ సీ ఐ కి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. అవసరమైతే ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్ కు విరామం ఇచ్చి, సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో బాయిల్డ్ రైస్ నిల్వలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే జిల్లా యంత్రాంగం తరపున తప్పనిసరిగా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. మిల్లర్లు పంపించే సీఎంఆర్ నిల్వలను వెనువెంటనే దిగుమతి చేసుకునేలా గోడౌన్ల వద్ద కూలీల సంఖ్య పెంచాలని, మిల్లర్లకు కోరిన వెంటనే గోడౌన్లలో బియ్యం దిగుమతి కోసం ఎక్కడ స్థలం అందుబాటులో ఉంటే అక్కడికి మిల్లర్లను అనుమతించాలని ఎఫ్.సీ.ఐ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , డి సి ఎస్ ఓ బ్రహ్మారావు , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2024 పై రాజకీయ పార్టీలతో సమావేశం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; లోకసభ ఎన్నికల కసరత్తు లో బాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 పై రాజకీయ పార్టీలతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రేట్ చార్ట్ పై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుపాలని అన్నరు.

జిల్లా లో జనాభా ప్రాతిపదికన పోలింగ్ కేంద్రాల పెంపు లాంటి అంశాల పై రాజకీయ పార్టీలు నాయకుల అభిప్రాయం పరిగణ లోకి తీసుకుంటామన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 ను రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాన్ని తెలుపాలన్నరు. పామ్ 6,7 లను పూర్తి చేయాలన్నారు. జనవరి 22 వరకు అభ్యంతరాల క్లైయిమ్స్ స్వీకరణ ,పిబ్రవరి 2 వ తేదీ లో గా క్లైయిమ్స్ పరిష్కారం పిబ్రవరి 8 న తుది జాబితా వెలువడుతుందన్నరు .ఈ కార్యక్రమంలో మల్లేశం, ఇశ్రాత్ అలీ,శ్రీనివాస్, నర్సింలు , గౌస్ ఖురేషి, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్‌క్రెస్ట్ రంగోలి ఉత్సవాలు

పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా సమతా గ్రూప్‌కి చెందిన జెన్‌క్రెస్ట్ కంపెనీ వారు జెన్‌క్రెస్ట్ రంగోలి ఉత్సవాలు గ్రామ మహిళలు మరియు రైతులతో కలిసి మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ కొత్తపేట గ్రామము లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్‌క్రెస్ట్ ప్రతినిధులు తెలంగాణ జోనల్ బిజినెస్ హెడ్ బాల చవడ రెడ్డి, రీజనల్ బిజినెస్ హెడ్ కిరణ్ కుమార్, రీజనల్ మార్కెటింగ్ మేనేజర్ సాయి సృజన్, టెరిటరీ మేనేజర్ సురేష్,గ్రామ సర్పంచ్ అనంత రావు గారు మరియు గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో గెలుపొందిన మహిళలకు కంపెనీ ప్రతినిధులు బహుమతులతో సత్కరించారు మరియు వ్యవసాయంలో అవలంబిస్తున్న నూతన పద్ధతులు మరియు నేలను సారవంతంగా ఉంచుతూ అధిక దిగుబడులు పొందుటలో అవగహన కల్పించారు.



# వంద శాతం ఓటర్ నమోదు కావాలి

### అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ వందశాతం ఓటరుగా నమోదు కావాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటర్లందరూ ఖచ్చితంగా వారి ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదు అవగాహనపై శనివారం జిల్లా కేంద్రంలోని ఇన్స్పెక్షన్ బంగ్లా నుండి పాత బస్టాండ్ వరకు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మెడికల్, ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, కళాకారులు, వివిధ కళారూపాల ఆటపాటలతో ఓటరు నమోదు పై పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో ప్రాధాన్యత కలదని, ఓటు వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. అర్హులైన వారందరూ ఓటరు జాబితాలో ఓటర్లుగా నమోదు చేసుకునేలా జిల్లా వ్యాప్తంగా వివిధ రకాలైన స్వీప్ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఫారం 6 ద్వారా ఓటరుగా నమోదు కావాలని,ఫారం 8 తో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ ర్యాలీతో అందరిలో చైతన్యం వచ్చిందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలోనూ ఓటరు నమోదు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తునున్నట్లు తెలిపారు. ర్యాలీలోడప్పు,గుస్సాడి కళాకారులు, ఒగ్గుడోలు కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, డిఆర్ఓ నగేష్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు,వర్కర్లు, అన్ని వర్గాల ప్రజలు, కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.



# గృహ లక్ష్మిని కొనసాగించాలి

- నారాయణ రావు పేట మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా
- ధర్నా కు దిగిన వివిధ గ్రామాల మహిళలు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ను కొనసాగించాలని వివిధ గ్రామాల మహిళలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వం గృహ లక్ష్మి పథకం ను రద్దు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ నారాయణరావుపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఇండ్ల మంజూరు పత్రాలు కెసిఆర్ ప్రభుత్వం లో వచ్చాయని, ప్రొసిడింగ్ కాపీలు తీసుకొని తామంతా పాత ఇండ్లు కూలగొట్టి గృహ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.

# భర్తపై అలిగి నేపాల్ వెళ్లిన నవ వధువు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భర్తను డ్యూటీకి వెళ్లకుండా తనకు తోడుగా ఉండమని అభ్యర్థించినా వినకుండా డ్యూటీకి వెళ్లడంతో అలిగిన భార్య స్వస్థలం నేపాల్ కు వెళ్లిపోయిన ఘటన శుక్రవారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్ కు చెందిన సోను తపా (27) గత రెండేళ్లుగా హిమాయత్ నగర్ లోని బ్లూ ఫాక్స్ హోటల్లో వెయిటర్ గా పనిచేస్తున్నారు. గత నెల నేపాల్ లోని తమ గ్రామం పక్కనే ఉన్న అజాంతక్ గ్రామానికి చెందిన ఊర్మిళ (22)ను పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు. అనంతరం ఉద్యోగరీత్యా తాను పనిచేస్తున్న హిమాయత్ నగర్ కు తీసుకువచ్చి ,ఇద్దరూ కలిసి అదే సమీపంలోని ఉర్దూ ఆల్ లైన్లో ఉన్న హైదరగూడలో కాపురం పెట్టారు. ఈ నెల 9న మధ్యాహ్నం 2 గంటల సమయంలో తాను డ్యూటీకి వెళ్తుండగా, వెళ్లవద్దని తన భార్య కోరిందని అన్నాడు. అయినా తాను డ్యూటీకి వెళ్లిపోయానని చెప్పాడు. అనంతరం 4 గంటల సమయం లో భార్యకు ఫోన్ చేయగా తాను ఇంట్లో ఉన్నానని వెల్లడించింది అని అన్నారు .అనంతరం మరల తిరిగి 9 గంటల సమయంలో కాల్ చేయగా తాను నేపాల్ లో ఉన్న తన బ్రదర్ ఇంటికి వెళ్ళిపోతు న్నానని మెసేజ్ పంపిందని అన్నాడు. తాను 9 : 45 నిమిషాల ప్రాంతంలో రూమ్ కి వెళ్లి చూడగా ,తాను నిజంగానే కనిపించలేదని అన్నారు. తనపై నేపాల్ లో ఇంతవరకు ఎటువంటి కంప్లైంట్ చేయలేదని చెప్పాడు. తాను వెళ్లిన నాటి నుంచి తన భార్య తల్లి శాంతి పర్యారుకు ఎన్నిసార్లు కాల్ చేసినా ఎత్తలేదని అన్నాడు. కనుక తన భార్య ఊర్మిళ ఎక్కడున్నది అనే విషయాన్ని తనకు తెలియ జేయాల్సిందిగా శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో నారాయణగూడ పోలీసులను సోను తప్ప కోరినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన తాము క్రైమ్ నెంబర్ 15 /2024 యు /హెచ్ ప్రకారం ఉమెన్ మిస్సింగ్ గా కేసు నమోదు చేసి తదుపరి పరిశోధన కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

## బోర్డు మీటింగ్‌లో ఎమ్మెల్యే లాస్యనందిత సమస్యల గురించి ప్రస్థావన



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆఫీసులో కీలకమైన సమావేశం జరిగింది. బ్రిగేడియర్ సోమశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బోర్డు మీటింగ్ లో సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే లాస్యనందిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పలు వార్డుల్లో చేయాల్సిన అభివృాఎద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే లాస్యనందిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వాటర్ ప్రాబ్లమ్ ను వెంటనే పరిష్కరించాలని విన్నవించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు బోర్డు అధికారులు స్పందించి పరిష్కరించాలని ఎమ్మెల్యే లాస్యనందిత కోరారు. ఎమ్మెల్యే హోదాలో లాస్యనందిత తొలిసారిగా ఈ బోర్డు మీటింగ్ లో పాల్గొనడం విశేషం. ఈ మీటింగ్ లో పలువురు బోర్డు మాజీ సభ్యులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద, పీజేఆర్‌లకు నివాళులర్పించిన బీసీ నేత తేళ్ల హరికృష్ణ

### మహా నేతల జయంతి సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహణ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి మూసాపేట్ యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్, తూము సంతోష్ కుమార్, తూము విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కెపిఎం గ్రౌండ్ లో స్వామి వివేకానంద, పి జనార్ధన్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, సందర్భంగా వారు హెల్త్ క్యాంపు కూడా నిర్వహించారు, ఈ హెల్త్ క్యాంపు కు గ్రామస్తులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంపులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానీ ఉపయోగించుకొని క్యాంపునీ విజయవంతం చేశారు, ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రసిద్ధ హిందూ యోగి అని, వేదాంత, యోగా తత్వ శాస్త్రాలలో సమాజంపై అత్యంత ప్రభావము చూపించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక వేత్త అని అన్నారు. రామకృాఎష్ణ మఠం స్థాపించి సేవలు అందించారని. ఆయన ఆశయాలను సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని అన్నారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్నా అంటే నేను ఉన్న అని ప్రతి ఒక్కరి హృాఎదయం లో నిలిచిపోయిన కార్మిక నాయకులు, దివంగత నేత, మాజీ మంత్రివర్యులు కీ.శే పి.జనార్ధన్ రెడ్డి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలంగాణా బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాసెట్టి నర్సింగ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృాఎష్ణ, సభ్యులు తుమ్ శశాంక్, నర్సింగ రావు మాదిగ, యం యస్ సీతారామయ్య, చారి, జై సంతోష్, టి. బాబు, ఎస్ కె మోసిన్, యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, పెద్దలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## హై కోర్ట్ షిఫ్టింగ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి - జీ.వో 55 రద్దు చేయాలి

### ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర పుర్వకంగానే హై కోర్ట్ షిఫ్టింగ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, జీ.వో 55 ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న హై కోర్ట్ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తానికి సేవలందిచారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర పూర్వకంగానే అగ్రికల్చర్ యూనివర్శిటి భూములను లాక్కోవడానికి తెరలేపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ యూనివర్శిటి భూముల జోలికి వస్తే అగ్రికల్చర్ యూనివర్శిటి విద్యార్థులకు అండగా ప్రజా పార్టీ నిలబడి విద్యార్థుల తరపున పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. నూతన హై కోర్టును ఫార్మా సిటీ ప్రాంతంలో వంద ఎకరా లలో నిర్మించాలన్నారు. కందుకూరు మండలం ప్రాంతం అభివృద్ధికి రవాణా సౌకర్యం అవకాశం ఉంటుందని అజయ్ కుమార్ యాదవ్ సూచించారు.



## గెలుపు ఎప్పుడు న్యాయానిదే



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; అయోధ్య అక్షింతల వితరణలో భాగంగా నిర్వాహకులపై ఇటీవల మోండా మార్కెట్ పి ఎస్ లో నమోదైన కేసును హై కోర్టు కొట్టివేసినట్లు హై కోర్ట్ న్యాయవాదులు శివప్రసాద్, కపిష్ తివారీ స్పష్టం చేశారు. అక్రమంగా నమోదు చేసిన కేసు పై చివరికి ధర్మం విజయం సాధించిందని భాజపా సీనియర్ నాయకుడు చీర శ్రీకాంత్ వెల్లడించారు. ఈ కేసు కు సంబంధించి సీనియర్ న్యాయవాది మహేష్ రాజే వేసిన పిటిషన్ ను విచారించిన హై కోర్ట్ ధర్మాసనం పోలీసులు అయోధ్య అక్షింతలు నిర్వాహకులపై పెట్టిన కేసులను కొట్టి వేసినట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసుల వ్యవహార తీరు చూస్తే రాజకీయ కుట్ర ఉన్నట్లు స్పష్టం అవుతుందని భాజాపా సీనియర్ నాయకుడు చీర శ్రీకాంత్ అన్నారు. రామ జన్మభూమి ట్రస్ట్ ఇచ్చిన పిలుపుమేరకు నిర్వహించిన అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని సైతం వివాదాస్పదం చేయడం బాధాకరమని ఎట్టకేలకు న్యాయం గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. హిందూ దేశంలో హిందూ దేవతల పట్ల ఇలాంటి చర్యలకు పూనుకోవడం మన సంస్కృాఎతిని దెబ్బతీస్తుందని అన్నారు. తమపై అక్రమంగా కేసులు నమోదు చేసి మోండా మార్కెట్ పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని అని హెచ్చరించారు.

## స్వామి వివేకానందకు కార్పోరేటర్ లచ్చిరెడ్డి నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ స్వామి వివేకానంద పార్కు వద్ద ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పూల మాలలు వేసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత దేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు. అలాంటి మహనీయులకు నివాళ్లు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరత జాతికి స్ఫూర్తి - యువతకు మార్గదర్శి

### స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగుదాం
### దేశాభివృద్ధిలో భాగస్వాములం అవుదాం
### స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె.సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభరత జాతికి స్ఫూర్తి, యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వా ములు కావాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఓ యువత మేలుకో అంటూ మన దేశ యువతకు తనదైన మార్గంలో దిశానిర్దేశం చేసి ఇను కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమైన మనస్సు గల యువత దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చగలదని విశ్వసించిన స్వామి వివేకానంద ఆశయ సాధనలో ప్రతి భాగస్వాములు కావాలన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఎన్జీఓస్‌కాలనీ స్వామి వివేకానంద పార్కు వద్ద గల వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసిన సంజయ్ కుమార్ నివాళ్లు అర్పించారు. బలమే జీవనం, బలహీనతే మరణం, నేటి యువకు కావాల్సింది ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పమైన మనస్సు లేచి నడు, గమ్యం చేరే వరకు విశ్రమించకు అని పథ నిర్దేశం చేసి విశ్వ యువనికపై భారత కీర్తిని ఇనుమడింప చేసి చరిత్రలో తనకంటూ సుస్థిర స్థానాన్ని పదలపర్చుకొని నరులలో ఇంద్రునిగా స్వామి వివేకానంద కీర్తి గడించారని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ గుర్తు చేశారు.

# రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షునిగా కర్ణం గణేష్ రవికుమార్



చేగుంట మేజర్ న్యూస్ :- తెలంగాణ రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షునిగా మెదక్ జిల్లా చేగుంట గ్రామానికి చెందిన కర్ణం గణేష్ రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాదులోని కాచిగూడ జి. హెచ్ .ఎం .సి గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశంలో రాష్ట్రంలోని 25 జిల్లాలకు గాను పాల్గొన్న 16 జిల్లాల ప్రతినిధుల అభిప్రాయం మేరకు ఏకగ్రీవంగా ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన కరణం గణేష్ రవికుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్రంలో రగ్బీ ఆట ఉన్నతి కోసం చేసిన కృషిని గుర్తించి తనను ఎన్నుకున్నందుకు జిల్లాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయి లో పథకాలు సాధించే స్థాయికి చేరుకునేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. క్రీడాకారులు వారి ఆటలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన అన్ని సదుపాయాల ఏర్పాటుకు పాటుపడతానని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రగ్బీ క్రీడా ప్రాధాన్యతను క్రీడాకారులు తెలుసుకునే విధంగా కృషి చేస్తానన్నారు. గణేష్ రవికుమార్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక అయినందుకు జిల్లాకు చెందిన జిల్లా క్రీడా యువజన అధికారి నాగరాజు, పి.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు పెద్ద నాగరాజు, యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుజగేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సురేష్, అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి మధు,జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, హ్యాండ్ బాల్ ప్రధాన కార్యదర్శి మహిపాల్ ,కబడ్డీ ప్రధాన కార్యదర్శి రమేష్, సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, మల్లీశ్వరి,రితేష్, మహేష్ ,వెంకటేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆటో అన్నలను ఆదుకున్న పడమటి అనంతరెడ్డి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: మండలంలోని గుంతపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు పడమటి అనంత రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలకు ప్రవేశపెట్టి నందు వలన ఆటో డ్రైవర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని సుమారు 20 గ్రామాల,255 మంది ఆటో డ్రైవర్లకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు.

# సర్వేనెంబర్1, 002లో అక్రమ మట్టి తరలింపు పై చర్యలు తీసుకోవాలని

## రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్: జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న పట్టించుకోని రెవిన్యూ అధికారులు సర్వే నెంబర్ 1,002 లో ఉట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న ఫంక్షన్ హాల్ కు అక్రమంగా సుమారు కొన్ని వందల ట్రిప్పులు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా రవాణా చేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు రెవెన్యూ అధికారికి ఆర్ఐ జయప్రకాష్ నారాయణ కు తెలుపగా మాకు ఎటువంటి సంబంధం లేదని అంటున్నాడు కాబట్టి దీనిపై పూర్తి బాధ్యత తాసిల్దారిది అంటున్నాడు అని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించాలని అక్రమ మట్టి తరలించిన వారిపై, జెసిబి, ట్రాక్టర్ ల పై తగు చర్యలు తీసుకోవాలని వీటికి సంబంధించిన వారిపై అధికార పరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా నాయకులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు దోమదుగు రమేష్, సీతా వెంకటేష్, రాజు, వీరేష్, అశోక్ తదితరులు పాల్గొని రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రెవెన్యూ అధికారులు పట్టించుకోని పక్షంలో జిల్లా కలెక్టర్ ను సంప్రదించస్తామని వారు తెలపడం జరిగింది.

# స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి

**: పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.**



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని పెద్ద శంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. స్వామి వివేకానంద ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.. ఆత్మవిశ్వాసంతో ఉంటే ప్రతి ఒక్కరు కష్టపడితే ఏమైనా సాధించవచ్చునని పేర్కొన్నారు.. స్వామి వివేకానంద ఆయన జీవితంలో చేసిన పలు సంఘటనలు ను వివరించారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. ప్రధానాచార్యులు వీరప్ప..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్.. జంగం రాఘవులు .. జనార్దన్.. క్రాంతి లాల్ జైహింద్ రెడ్డి.. శ్రీనివాస్.. సీతారామారావు సతీష్ గౌడ్ .. సర్వేశ్వర్ మహంకాళి కృష్ణమూర్తి.. నరసింహ చారి.. శైలేష్ పూర్వ విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకానందుని అడుగుజాడల్లో యువతను నడవాలి

**తూప్రాన్‌లో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా స్వామి వివేకానంద విగ్ర ఆవిష్కరణ యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి ,,ఎలక్షన్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం తూప్రాన్ హై స్కూల్ ఎదురుగా స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని వివేకానంద యూత్ సభ్యులు తుమ్మెల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ప్రజాపతిలో భారీగా హాజరై ఆయన సేవలను కొనియాడారు యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూక్తులను పాటించాలని భక్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుబ్ర మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ వివేకానంద యూత్ సభ్యులు భిక్షపతి మాణిక్యం నాగరాజు డాక్టర్ ప్రదీప్ సింహ, వికాస్ , బిజెపి నాయకులు బండారు దుర్గ రాజ్ యాదవ్, జానకిరామ్ గౌడ్ తాటి విఠల్ ఆర్ఎస్ఎస్ నాయకులు ఏపూరి రాజు తాటి వెంకటేశం నాగరాజు పూల శీను సంతోష్, టిఆర్ఎస్ శివపేట మండల అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ మనోరాబాద్ సర్పంచ్ చిటికలు మహిపాల్ రెడ్డి కాళ్లకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ తూప్రాన్ కౌన్సిలర్లు మామిడి వెంకటేశం సత్య లింగం పల్లెర్ల రవీందర్ గుప్తా చిన్న భగవాన్ రెడ్డి ,,తాటి లక్ష్మీనారాయణ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బంగారం కుదవపై పది లక్షల వరకు లోన్

## సౌకర్యం కల్పించిన డీసీసీబీ బ్యాంక్




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ మమత శుక్రవారం మీడియా ద్వారా ప్రజలకు ముఖ్య విషయాన్ని తెలియజేస్తూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో బంగారం తాకట్టుపై ఒక్కొక్కరికి 10లక్షల వరకు గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుంది,ఈ లోన్ పై వడ్డీ కేవలం 0.90పైసలు మాత్రమేనని,లోన్ తీసుకున్న వారు ప్రతినెల మరియు ఒక సంవత్సరం డబ్బులను ఒక్కేసారి చెల్లించే సౌకర్యం ఉంది,కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పేటలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : వివేకానంద జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని వివేకానంద విగ్రహానికి పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ఆర్ వి ఎస్ సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి... తదితరులు పూలమాలలు వేశారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువతతో పాటు ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్ రాష్ట్ర ఓబిసి సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్.. ఆయా పార్టీల నాయకులు ఆర్యన్ సంతోష్ కుమార్.. జంగం రాఘవులు . లక్ష్మణ్.. ఆర్ వి ఎస్ భాధ్యులు మైసయ్య.. గార్ల సంగమేశ్వర్ .. హరికిషన్.. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..